క్లుప్తంగా

భక్తి శ్రద్ధలతో స్వామివార్ల మందిర వార్షికోత్సవం

రెంటచింతల: మండల కేంద్రమైన రెంటచింతలలోని బ్రహ్మయ్య బావి సెంటర్‌లోని విఘ్నేశ్వరస్వామి, అభయాంజనేయస్వామి, షిరిడి సాయిబాబా, వెంకటేశ్వరస్వామి, నాభిశిల వార్ల మందిరం వార్షికోత్సవం బుధవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. విజయ కుమార్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆక్యుకేర్ హీలింగ్ సెంటర్ ప్రారంభం



పిడుగురాళ్ల: పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులోని సిరిప్లాజాలో ఆక్యుప్రెజర్ క్లినిక్‌ను బుధవారం వికాస హాస్పిటల్ అధినేత వైద్యులు డాక్టర్ కంపా శరత్ చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...రుగ్మతలతో మంచం పట్టిన వారికి కూడా పునఃశక్తి వంతులను చేసి శరీరానికి పూర్తిస్థాయి ఆరోగ్యాన్ని ఇవ్వవచ్చునని, పురాతన వైద్యంతో మన పెద్దలు ఆయుష్షును పెంచుకున్నారని ఆయన అన్నారు. మందుల సహాయం లేకుండా ఆపరేషన్ లేకుండా తక్కువ ఖర్చుతో జరిగే ఈ వైద్య విధానాన్ని పేదలకు సైతం అందుబాటులోకి తేవడానికి ఆక్యుతెరపిస్ట్ శివకుమార్ కృషి ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మేకల శ్రీనివాసరెడ్డి, ప్రసన్నకుమార్ తదితరులు తెలిపారు.

నేడు క్రెడిట్ క్యాంప్

దాచేపల్లి: స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో గురువారం క్రెడిట్ క్యాంప్ నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎంపీ అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పంచాయతీ పరిధిలో బీసీ, ఓసీ, ఈడబ్ల్యూఎస్, కాపు వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు వ్యక్తిగత రుణాల కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారంతా క్రెడిట్ క్యాంప్‌లో తప్పనిసరిగా పాల్గొన్నాలని కోరారు. ఆన్‌లైన్ దరఖాస్తుతో పాటుగా కులం, ఆదాయం, నివాసం, రేషన్, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు తీసుకుని క్రెడిట్ క్యాంప్‌కి రావాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఫొటోగ్రాఫర్ మృతి



కొలగాని సురేష్ బాబు (ఫైల్)

నరసరావుపేట టౌన్: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఫొటోగ్రాఫర్ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇస్సాప్పాలెం గ్రామానికి చెందిన కొలగాని సురేష్ బాబు (36) నరసరావుపేట పట్టణంలో ఫొటోగ్రాఫర్‌గా పని చేస్తుంటాడు. గత శుక్రవారం ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలోని సత్తెనపల్లి రోడ్డు లోని స్టేడియం వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ప్రమాదానికి గురయ్యా డు. సంఘటనలో సురేష్ బాబుకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని సమీపంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వాటర్ టిప్పర్-కంటైనర్ ఢీ

చిలకలూరిపేటటౌన్: ఒంగోలు నుండి గుంటూరు వెళ్తున్న కంటైనర్ లారీ, హైవేపై మొక్కలకు నీళ్ల చల్లుతూ నిల్చున్న టిప్పర్‌ను వెనకనుంచి ఢీ కొంది. సేకరించిన వివరాల ప్రకా రం... ఒంగోలు నుంచి గుంటూరు వైపు ప్రయాణిస్తున్న కంటైనర్ లారీ పట్టణంలోని పురుషోత్తమపట్నం బైపాస్‌పై రాగానే సెంట్రల్ డివైడర్‌పై మొక్కలకు నీళ్లచల్లుతున్న హైవేకు చెందిన టిప్పర్‌ను ప్రమాదవశాత్తు కంటైనర్ ఢీకొంది. ఉదయం 10.30 సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో టిప్పర్ ఏకంగా డివైడర్‌పైకి వెళ్లగా, కంటైనర్ లారీ ముందుభాగం పూర్తిగా ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో కంటైనర్ వాహనం క్యాబిల్‌లోని డ్రైవ ర్ చిక్కుకుపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపకశాఖ అధికారు లు సంఘటనా స్థలికి చేరుకున్నారు. ఫైర్ ఆఫీసర్ కిరణ్‌కుమార్‌రెడ్డి సిబ్బంది క్యాబిన్‌ను బ్రేక్ చేసి డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అనంతరం డ్రైవర్ మురుగన్‌ను 108 వాహన సిబ్బంది ప్రాథమిక చికిత్సలు చేసి ఆస్పత్రికు తరలించారు.

కట్నం కోసం వేధిస్తున్న భర్తపై కేసు నమోదు

నరసరావుపేటటౌన్: భార్యను అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త, అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ ఎం.వి. చరన్ బుధవారం తెలిపారు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హరికృష్ణనగర్‌కు చెందిన కొండ్రగుంట శ్రీలక్ష్మీకు సంతమాగులూరు మండలం అడవిపాలెం గ్రామానికి చెందిన అనిల్ కుమార్‌తో 2021లో వివాహం అయ్యింది. గత కొన్ని నెలలుగా భర్త, అత్త, ఆడపడుచు అదనపు కట్నం కోసం వేదిస్తున్నారు. విడాకుల కాగితాల మీద సంతకాలు పెట్టాలని బలవంతం చేస్తున్నట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పది పరీక్షల్లో సత్తా చాటారు..



లక్ష్మీ రేఖ(574) జులకల్లు స్కూల్







బొల్లా గీతా అఖిల్‌రెడ్డి(593) | మల్లికార్జున నాయక్(592) | కోట అనిత (591) | సన్నిగంటి లాస్య. (590) | పి.హర్షవర్దన్ రెడ్డి(583)



మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులతో తుమ్మకోట జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు

రెంటచింతల: రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలో 786 మంది విద్యార్థులకు గాను 663 మంది ఉత్తీర్ణత సాధించడంతో 84.35 శాతం వచ్చినట్లు ఎంఈఓ-2 వై.శివనాగేశ్వరరావు తెలిపారు. స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల 56.83 శాతం, వైఆర్ఎస్ స్కూల్ 83.33 శాతం, లూథరన్ బాలికల హైస్కూల్ 81.82 శాతం, ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల 88.89 శాతం, సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ 74.19 శాతం, జెట్టిపాలెం ఏపీ మోడల్ స్కూల్ 79.49 శాతం, తుమృకోట జిల్లా పరిషత్ స్కూల్ 75 శాతం, మిట్టగుడిపాడు కస్తూరిబా పాఠశాల 91.89 శాతం, రెంటాల జెడ్పీ 92 శాతం, పాలువాయి జెడ్పీ 60.87 శాతం, ఫాతిమా విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, బాలవికాస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, ఆల్ఫోర్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ 100 శాతం, వివేక టెక్నో స్కూల్ 96.67 శాతం, రామకృష్ణ గురుకుల పాఠశాల 91.38 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు, ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి కె. సంపత్‌నాయక్ 573 మార్కులు సాధించినట్లు ఎంఈఓ తెలిపారు.

ఫాతిమా స్కూల్ విద్యార్థుల ప్రతిభ

స్థానిక ఫాతిమా విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు వరసగా బొల్లా గీతా అఖిల్‌రెడ్డి 593, మూఢావత్ మల్లికార్జున నాయక్ 592, కోట అనిత 591, సన్నిగంటి లాస్య 590 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఏరువ ప్రతాప్‌రెడ్డి, డైరెక్టర్ ఏరువ మల్లారెడ్డి, హెచ్‌ఎం ఏరువ స్టీఫేస్టార్ తెలిపారు. విద్యార్థులను వారు అభినందించారు.

వెల్దుర్తి మండలంలో..

వెల్దుర్తి: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 65 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. మండలంలో మొత్తం 339 మంది పరీక్షలు రాయగా అందులో 220 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. శిరిగిరిపాడు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని జి.శివమణి 580 మార్కులు సాధించగా జి.నాగేంద్ర ప్రసాద్ 578, ఏపీ మోడల్ స్కూల్‌లో 75కి 62 మంది పాస్, 13 మంది తప్పారు. 82.6శాతం పాస్ కాగా జెడ్పీహెచ్ఎస్ గుండ్లపాడు 56శాతం, జెడ్పీహెచ్ఎస్, మండాది 65శాతం, వెల్దుర్తి జెడ్పీహెచ్ఎస్ 57.60 శాతం, జెడ్పీహెచ్ఎస్, శిరిగిరిపాడు 44.70 శాతం, ఏపీ గిరిజన ఆశ్రమ పాఠశాల 58.80, వెల్దుర్తి కేజీబీవీ 80.50 శాతం ఉత్తీర్ణత నమోదు అయినట్లు చెప్పారు. వెల్దుర్తి హారిక హైస్కూల్ విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు.



గురుకుల పాఠశాల విద్యార్థి సంపత్‌నాయక్‌కు బహుమతి అందచేసి అభినందిస్తున్న ప్రిన్సిపాల్

టెన్త్ ఫలితాలలో బాలికల హవా

కారెంపూడి: మండలంలో చినగార్లపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఓ అఖిల 573 మార్కులు, పెదకొదమగుండ్ల జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని బి.సరోజిని నాయుడు 577 మార్కులు, కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థి పి.నవ్య 577 మార్కులు సాధించారని పేర్కొన్నారు.

పిడుగురాళ్ల మండలంలో..

పిడుగురాళ్లరూరల్: ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు కార్పొరేట్ స్థాయికి దీటుగా మార్కులు సాధించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పల్లప్రోలు హర్షవర్దన్‌రెడ్డి 583 మార్కులు సాధించాడు. జానపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి కె.లక్ష్మీ ప్రసన్న 579 మార్కులు, జూలకల్లు జెడ్పీహైస్కూల్ విద్యార్థిని ఎస్.లక్ష్మీరేఖ 574 మార్కులు, తుమ్మలచెరువు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థిని పి.గాయత్రి 558 మార్కులు సాధించారు. అదే విధంగా వెంకటాపురం జెడ్పీ హైస్కూల్ పి.వినయ్ విద్యార్థి 510 మార్కులు, గుత్తికొండలోని జిల్లా పరిషత్‌హైస్కూల్‌లో షేక్ షబీరాబి 535 మార్కులు సాధించి పాఠశాల మొదటి స్థానంలో నిలిచింది.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మండలంలో 492 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 379 మంది ఉత్తీర్ణులయ్యారని 77 శాతం పాస్ అయ్యారని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈఓ రవికుమార్ అభినందించారు.

విజయపురిసౌత్‌లో..

విజయపురిసౌత్: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించి తమ సత్తా చాటారు. నాగెండ్ల శ్రీ ప్రజ్ఞిక 584, ఈ.లాస్య 571, బాణావత్ శిరిషాబాయి 559 మార్కులు సాధించారు. ఈ పాఠశాలలో 98 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరవ్వగా 90 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 76 మంది విద్యార్థులకు గాను 60 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఎం.హేమలత 554, డి.సుష్మ 551 మార్కులు సాధించారు. పీటీజీ పాఠశాలలో 45 మంది విద్యార్థులకు గాను 35 మంది ఉత్తీర్ణత సాధించగా యాకసిరి మహేష్ 494 మార్కులు సాధించాడు. మాచర్ల మండలం ఏడో మైలు గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో 52 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 43 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో వి.శృతిరాణి 567 మార్కులు సాధించింది. ఆయా పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ మేరి మంజుల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం యు.లక్ష్మి, పీటీజీ ప్రిన్సిపాల్ పి.శామ్యూల్ జోబ్, ఉపాధ్యాయులు అభినందించారు.

దాచేపల్లి మండలంలో..







గంధం నిఖిల్‌రాజు | పల్లి వెంకటశ్రీరాం | జగన్నాథం చిరు | వినుకొండ అనిల | బి. కావ్య



ఎ.రామసాయి హర్షిత్‌రెడ్డి



కటికాల మహేశ్వరిని అభినందిస్తున్న ఎంఈఓ పినాకపాణి

దాచేపల్లి: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం ప్రకటించిన ఫలితాల్లో దాచేపల్లి మండలం పెదగార్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని 576 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో మొదటిస్థానంలో నిలిచారు. దాచేపల్లి జెడ్పీ నుంచి 214 మంది విద్యార్థులకు 151 మంది, ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 84 మందికిగాను 71 మంది, కేజీబీవీలో 35మందికి గాను 25 మంది, మహాత్మజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 25 మందికి గాను 25 మంది, రామాపురం జెడ్పీలో 19 మందికి గాను 9 మంది, పెదగార్లపాడు జెడ్పీలో 48 మందికిగాను 37 మంది, మాదినపాడు జెడ్పీలో 24 మందికిగాను 10 మంది, తంగెడ జెడ్పీలో 63 మందికిగాను 44 మంది, ముత్యాలంపాడు జెడ్పీలో 21 మందికిగాను 20 మంది, కేసానుపల్లి జెడ్పీలో 18 మందికిగాను 9 మంది, గామాలపాడులో 25 మందికిగాను 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ పినాకపాణి చెప్పారు. మండలస్థాయిలో మొదటిస్థానంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థి వై.ప్రణీత్ 592 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులు కటికాల మహేశ్వరి(576), గంధం నిఖిల్‌రాజు(572), పల్లె వెంకటశ్రీరామ్(561), బి. కావ్యభాయి(541), వినుకొండ అనిల(456), జగన్నాధం చిరు(559), ఎస్. యశ్వంత్(475), ఎం. గాయత్రి(470), టి. దత్తాత్రేయుడు(549), వై. మాధురి(553), ఎ. రామసాయి హర్షిత్‌రెడ్డి(548)లను ఎంఈవో సన్మానించారు.

పిడుగురాళ్ల పరిధిలో 83 శాతం..

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణం, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పదో తరగత పరీక్షా ఫలితాల్లో 83 శాతం మంది విద్యార్థులు పాస్ అయ్యారు. మొత్తం 2,076 మంది విద్యార్థులకు గాను 2054 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 1713 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో నారాయణ స్కూల్‌కు చెందిన జ్యోతిర్మయి 594 మార్కులు, లింగాల వెంకట నరసింహారెడ్డి 592 మార్కులు, శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో కె.రాజశ్రీ 591 మార్కులు సాధించారు.

టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు



కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం



సంబరాలు జరుపుకుంటున్న నారాయణ స్కూల్ విద్యార్థులు






స్కూల్ ఫస్ట్ వెంకట కావ్య | పి. అక్షిత షైనీ | యశ్వంత్ | వై.చిన్మయ సాయి

మాచర్ల: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలతో విజయకేతనం ఎగురవేశాయి. కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కి చెందిన పదో తరగతి విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల హెచ్‌ఎం హనుమంతరావు, డైరెక్టర్ డాక్టర్ శివ తెలిపారు. బుధవారం విడుదలైన 10 తరగతి పరీక్షల్లో కృష్ణవేణి స్కూల్ షేక్ ఖాజా అజ్గర్ 600/584 మార్కులతో మొదటి స్థానం సాధించినట్లు తెలిపారు. 500లకు పైగా 33 మంది సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు చైర్మన్ ఎస్ రాజు, రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, సదాశివరాజ్, హరిశ్చంద్రలను అభినందించి, మిఠాయిలు పంచారు.

కిడ్స్ పాఠశాలలో..

పట్టణానికి చెందిన కిడ్స్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు ప్రిన్సిపాల్ జేవీఎస్ఆర్‌కే శాస్త్రి బుధవారం తెలిపారు. మొత్తం 102 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 100 ఉత్తీర్ణత సాధించటంతో పాటు పాఠశాలకు చెందిన కాకర్ల వెంకట కావ్య(593), అక్షిత షైనీ(585), బి.యశ్వత్(584) మార్కులు సాధించారు. 36 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించారన్నారు. 66 మంది 500 మార్కులు సాధించారన్నారు.

నారాయణస్కూల్‌లో..

పట్టణంలోని నారాయణ స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత అయినట్లు పాఠశాల హెచ్‌ఎం ఉల్లారెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన వై.చిన్మయ సాయి 590 మార్కులు సాధించినట్లు చెప్పారు. నూరుశాతం విద్యార్థులు 500లకు పైగా మార్కులు ఎక్కువగా సాధించారన్నారు. ఉత్తమ ఫలితాల సాధన నేపథ్యంలో ఏజీఎం లక్ష్మణ్‌రెడ్డి, కో ఆర్డినేటర్ భద్రారెడ్డి, గౌసియా, రిహానిలు బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జిలు ఆంజనేయులు, పవన్, ఉదయలక్ష్మి, సునీత, అడ్మినిస్ట్రేషన్ శివకిరణ్‌రాజు తదితరులున్నారు.

సెయింటాన్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్..

పట్టణంలోని సెయింటాన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థిని 590 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు యాజమాన్యం తెలిపింది. బుధవారం ఫలితాలు విడుదలైన ఉత్తమ ఫలితాలు సాధించినట్లు సంబరాలు జరిపారు.

పట్టణంలోని వాణి విద్యానికేతన్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ కె.వెంకట రమణ తెలిపారు. ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు ప్రిన్సిపాల్ సురేష్ తెలిపారు.

గౌతమ్ మోడల్ స్కూల్..

పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటి మంచి మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ అనిల్ పేర్కొన్నారు. దేవరాయి శివనందిని 587, దొంగరి శృతి 580, కానాల సంజీవరెడ్డి 579 మార్కులు సాధించారన్నారు. డైరెక్టర్ లింగా గురవయ్య, షేక్ ఖాశిం, ఉపాధ్యాయురాలు ఊటుకూరు నీరజ, శైలజ, విద్య, ఝాన్సీ విద్యార్థులను అభినందించారు.

గ్రామస్తులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



అచ్చంపేట: గ్రామస్తులు ముఖ్యమైన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అచ్చంపేట సీఐ పి.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని చింతపల్లిలో మంగళవారం రాత్రి గ్రామస్తులకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల వచ్చే అనర్థాలను వివరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపే వారు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం నేరంగా పరిగణింపబడుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలలో మద్యం ప్రభావం, సైబర్ మోసాలు, దోపిడీల బారిన పడకుండా ఏ విధంగా ఉండాలో వివరించారు. ఇంటర్నెంట్ సురక్షితంగా ఎలా వాడుకోవాలో వివరించారు. బాల్యవివాహాల వల్ల అనర్థాలను తెలియచేశారు. బాల్య వివాహాలపై సమాచారం అందజేసేందుకు 1098కి ఫోన్ చేయాలని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వైద్య శిబిరం ప్రారంభించిన డాక్టర్ గజ్జల

రుద్రవరం(ముప్పాళ్ల): మండలంలోని రుద్రవరం గ్రామంలో గజ్జల నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో జీబీఆర్ హాస్పిటల్ వైద్య బృందం బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి పాల్గొని వైద్య సేవలందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాప్రోలు వెంకటకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఇందూరి నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఎంజేఎం రామలింగారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

తప్పుడు కేసులకు భయపడొద్దు..

పోరాటాలు మనకు కొత్తకాదు.. మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



దాచేపల్లి: అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో ఎన్ని తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా జైలులో పెట్టిన అధైర్యపడొద్దని, గుండెధైర్యంతో నిబ్బరంగా ప్రజల్లోకి వెళ్లాలని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులపై కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులపై బుధవారం ఆయన తీవ్రంగా స్పందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా, ప్రధానంగా గురజాల నియోజకవర్గంలో ఎంతోమంది వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయడం, గ్రామాల్లో ఉండకుండా తరిమేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పరిపాలనా పక్కన పడేసి మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసుల్లో ఆయన్ను ఇరికించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో పని చేసిన అధికారులందరిపై కక్షపూరితమైన చర్యలకు కూటమి ప్రభుత్వం పాల్పడుతుందని, సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులుతో పాటు సమర్థంగా పని చేసిన అధికారులను టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు పెడుతుందని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులపై టీడీపీ ప్రభుత్వానికి తప్పుడు కేసులు పెట్టటం కొత్తేమికాదని, 2010కి ముందు రోజులను ఒక్కసారి గుర్తు చేసుకుంటే వైఎస్ జగన్ దగ్గర నుంచి సామాన్య కార్యకర్త వరకు ఎంతోమందిపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతన వచ్చిందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చిన మళ్లీ వైఎస్ జగన్ సీఎం కావటం తథ్యమని మాజీ ఎమ్మెల్యే కాసు చెప్పారు.

జనార్ధనస్వామి ఆలయ భూముల వేలం

రెంటచింతల: మండలంలోని తుమృకోటలోని జనార్ధనస్వామి ఆలయం భూముల కౌలు హక్కుల వేలం దేవస్థానం ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈఓ గాదె రామిరెడ్డి తెలిపిన వివరాలు.. దేవస్థానానికి చెందిన కాట్రేటి డొంకలో సర్వే నంబర్ 537లో ఉన్న 9.84 ఎకరాల మెట్టభూమిని రూ.45 వేలకు గుండపనేని ప్రశాంత్, అర్చక మాన్యం సర్వే నంబర్ 211లో ఉన్న తాటిచెట్ల మాన్యం 7.40 ఎకరాలను పోట్ల కోటేశ్వరరావు రూ.45 వేలకు వేలంలో దక్కించుకున్నారు. గన్నవరం బ్రిడ్జి దగ్గర సర్వే నంబర్ 172లో ఉన్న 15 ఎకరాల మాగాణి భూములకు నిర్వహించిన బహిరంగ వేలం వాయిదాపడినట్లు తెలిపారు. ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొని పాడుకున్న వారికి 2025- 2026 నుంచి 2027-2028 వరకు మూడేళ్లపాటు కౌలు హక్కును పొందటం జరుగుతుందని వివరించారు. కౌలు హక్కు పొందిన వారు ముందుగానే ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలాఖరులో చెల్లించి భూమిలో ప్రవేశించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ నెల 25వ తేదీన మండలంలోని మిట్టగుడిపాడు దేవస్థానాల భూములకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆసక్తి కలిగిన రైతులు ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

గణపవరంలో ఆలయ జీర్ణోద్ధరణ పనులు ప్రారంభం



నాదెండ్ల: గణపవరం గ్రామంలో శతాబ్ద కాలం క్రితం నిర్మించిన అంకమ్మతల్లి ఆలయం శిథిలావస్థకు చేరటంతో గ్రామస్తులు జీర్ణోద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. సుమారు వందేళ్ళ క్రితం గ్రామంలో తడపర పోసి (స్మాల్‌పాక్స్) 150 మంది వరకూ మృత్యువాత పడ్డారు. అంకమ్మతల్లిని ప్రతిష్టిస్తే గ్రామం సుభీక్షంగా ఉంటుందని పండితులు చెప్పటంతో గ్రామస్తులు అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ప్రస్తుతం ఈ ఆలయం శిథిలావస్థకు చేరటంతో పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బుధవారం ఉదయం 7 గంటలకు ప్రత్తిపాడుకు చెందిన బృందావనం ఆదిత్య నరసింహాచార్యులు బృందం ఆధ్వర్యంలో విశ్వక్‌సేన పూజ, పుణ్యావాచనం, వాస్తుపూజ, వాస్తుహోమం, అభిషేకాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన వలేటి నరసింహా రావు, మాదినేని చంద్రమౌళి దంపతులు పీటలపై కూర్చుని శాంతిహోమం నిర్వహించి అనంతరం పూర్ణాహుతి చేశారు. తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

టైరు పంక్చరైంది.. ట్రక్కు అదుపుతప్పింది!



యడ్లపాడు: టైర్ పంక్చర్ కావడంతో మామిడిలోడుతో వెళ్తున్న ట్రక్కు డివైడర్‌ను ఢీకొన్న సంఘటన మం డలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గుంటూరు నుంచి దర్శికి వెళ్తున్న ట్రక్కు మండల కేంద్రమైన యడ్లపాడు ఉప్పవాగు పరిధిలో రాగానే వాహనం వెనుక టైర్ పంక్చర్ అయింది. వేగంగా ఉన్నందున ట్రక్కు అదుపు తప్పి రహదారి సెంట్రల్ డివైడర్‌ను ఢీకొంది. ప్రమాదంలో వాహనం ధ్వంసం కాగా, మామిడి కాయలు రోడ్డు, డివైడర్‌పై చెల్లాచెదురుగా పడ్డాయి. డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆ సమయంలో వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఎస్ఐ టి.శివరామకృష్ణ సిబ్బందితో వెళ్లి వాహనాన్ని డివైడర్‌ను, కిందపడ్డ మామిడి కాయలను తీయించారు.

సివిల్స్ విజేత అంబటి యామినికి సత్కారం



నరసరావుపేట: సివిల్స్‌లో ఐఆర్ఎస్‌కు ఎంపికై న అంబటి యామినీని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సత్కరించారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో తన బంధువులతో కలిసి ఎమ్మెల్యే చదలవాడను కలిశారు. ఈ మేరకు ఆమెను దుశ్సాలువతో సత్కరించి అభినందించారు. అలాగే పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ విట్ కళాశాలకు చెందిన ఉపాధ్యాయులు, ఇంటర్ విద్యార్థులు మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఆల్ ఇండియా 26వ ర్యాంక్, 146, 463, 963, రాష్ట్రంలో రెండోస్థానం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. అనంతరం స్థానిక గడియార స్తంభం వద్ద గల అంజుమన్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ కమిటీ సభ్యులుగా నియమితులైన మస్తాన్ షరీఫ్, మదీనా రసూల్. హాజీ కరీముల్లా, బుజ్జి కరీముల్లా, ఖాసీం పీరా, జనసేనకు చెందిన నాగుల్ మీరా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడను కలిశారు.